నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 30 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## శ్రీవారి సేవలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దర్శించుకున్నారు. అదివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ



సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ మహా ద్వారం వద్దకు చేరుకున్న చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌కు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఇస్తికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ధ్వజ స్తంభాన్ని స్పృశించి ఆలయ ప్రవేశం చేశారు. దర్శనానంతరం ఆలయ విశిష్టత ను జస్టిస్ చంద్రచూడ్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వివరించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు జస్టిస్ చంద్ర చూడ్‌కు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

## అక్రమంగా కలప రవాణా.. కనుమరుగౌతున్న పచ్చని చెట్లు

### మామూళ్ల మత్తులో అటవీశాఖ అధికారులు



వివరాలు 2లో

## తప్పుని కప్పిపుచ్చలేదని కక్ష కట్టిన ఉన్నతాధికారి

- పనిచేసే అధికారిపైనే బదిలీ వేటు వేయించిన వైనం
- రేణిగుంట మండల స్థాయి అధికారికే తప్పని తిప్పలు
- పంచాయతీరాజ్ శాఖలో చక్రం తిప్పిన పూర్వ ఎంపీడీఓ
- ఆయన సన్నిహితుడికి స్థానం కల్పించడంలో ఆంతర్యమేమిటి...?
- వ్యక్తిగత కక్షేనంటూ సర్వత్ర విమర్శలు




**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడు ప్రభుత్వ అధికారులను కింది స్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు బదిలీ చేయడం తరచూ వింటూనే ఉంటాం. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు నుండే ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ పదేపదే బహిరంగ సభలో వారివారి ఉద్యోగ స్థానాల్లో పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేసే అధికారులకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతలు అప్పగిస్తామని తెలిపిన విషయం విధేయతమే. ఈ నేపథ్యం లో రాజకీయాలకతీతంగా పారదర్శకంగా జరుగుతున్నటువంటి బదిలీల్లో వ్యక్తిగత, కక్షపూరిత బదిలీలు మండలంలో

మిగతా 2లో



# తప్పుని కప్పిపుచ్చలేదని కక్ష కట్టిన ఉన్నతాధికారి

(మొదటిపేజీ తరువాయి)

చోటుచేసుకుంటున్నాయి. ఈ తరుణంలో వ్యక్తిగత కారణాలతో పంచాయతీరాజ్ శాఖ ఓ ఉన్నతధికారి రేణిగుంట మండల ప్రజా పరిషత్ ఉన్నత స్థాయి అధికారిపై బదిలీ వేటు (రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతానికి) వేయించారంటూ మండల వ్యాప్తంగా సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత పాలకుల ఒత్తిళ్లు లేనప్పటికీ సహజంగా గత ప్రభుత్వంలో విధులు నిర్వహించిన అధికారులపై ప్రభుత్వం మారగానే బదిలీ చేయించడం సర్వ సాధారణం. ఎందుకంటే అప్పట్లో వారికి అనుకూలంగా వ్యవహ రించలేదని బదిలీ చేయిస్తుంటారు. కానీ ఇక్కడ మాత్రం ప్రస్తుత పాలకులు వ్యతిరేకత ఏమాత్రం లేకపోయినప్పటికీ ఉన్నతాధికార వేధింపులతో బదిలీ రూపంలో బదిలీ అయిపోతున్న అధికారి.

**వివాదాస్పద రహిత అధికారి...** ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మండల ప్రజా పరిషత్ అధికారి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకూ తన విధులలో తనకంటూ ఒక ప్రత్యేకతను గుర్తింపుని సొంతం చేసుకుంటూ వివాదాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న అధికారి. ఇప్పటివరకు మండల కేంద్రమైనటువంటి రేణిగుంట మండలంలో పంచాయతీల పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు కొరత లేకుండా చేస్తూ, విధులు నిర్వహిస్తున్న అధికారి. ఈ అధికారి ప్రస్తుత ప్రభుత్వం అది ప్రతిపక్ష , ప్రభుత్వం అన్న తేడా లేకుండా వృద్ధులకు వికలాంగులకు ప్రతి నెల అందించే పెన్షన్ విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో నమ్మకం కలిగే విధంగా ఒకటో తారీఖున ఒకే రోజు రమారమి 97శాతం పెన్షన్ అందించే విధంగా చర్యలు చేపట్టిన అధికారి. దీనితోపాటు అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రముఖుల రాకపోకల విషయంలో ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రోటోకాల్ విషయంలో నిర్వహించే ఈ అధికారి.

### ఈ బదిలీలో చక్రం తిప్పిన పూర్వపు ఎంపీడీఓ

గతంలో ఈ మండలంలో విధులు నిర్వహించి వివాదాలకు కేంద్ర బిందువు అయినటువంటి ఓ అధికారి పదోన్నతి పొంది జిల్లాస్థాయి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారి తన అత్యంత సన్నిహితుడు అయినటువంటి ఓ అధికారికి ఈ స్థానం కల్పించడంలో పూర్తిస్థాయిలో చక్రం తిప్పి ఈ అధికారిని బదిలీ చేయించారంటూ స్థానిక కార్యాలయ సిబ్బంది అంతర్గతంగా చెవులు కోరుకుంటున్నారు. ఇక్కడ కార్యాలయం సిబ్బంది అంతర్గ తంగా చర్చించుకుంటున్న మారో విషయం ఏంటంటే ఈ అధికారి ఇదే మండలంలో గతంలో తన క్రింది స్థాయి మహిళా ఉద్యోగిని వేధించారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాది కారులు విచారణ చేపట్టి మందలించారని ఆ సమయంలో ప్రస్తుత అధికారి ఆయన గారి వేధింపులులకు సంబంధించి విచారణ నివేదిక పత్రంకు బాధిత మహిళకు సంబంధించి వ్యతిరేకంగా తనకు అను కూలంగా చేయకుండా తన అడుగులకు మడుగులు వేయలేదు అని ఈ రకంగా కక్షపూరితంగా వివరిస్తున్నాడని తోటి సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఈయన గారి ఖాతాలో ఈ అధికారి కాకుండా చెప్పుకోలేని కొంతమంది మహిళా ఉద్యోగులు కూడా ఉన్నారంటు న్నారు. ఇకనైనా పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారుల స్పందించి బదిలీ పేరుతో బలైన అధికారులుకు భరోసాగా ఉండాలని స్థానిక మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు.

# భారతమ్మకు బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఆదర్శిని పత్రిక సంపాదకులు ఎల్లయ్య కుమారుడు సురేష్ పిళ్ళై తల్లి భారతమ్మ సంస్మరణ సభలో శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖులు తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప భారతమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ నివాళు లర్పించారు.



# అక్రమంగా కలప రవాణా.. కనుమరుగౌతున్న పచ్చని చెట్లు

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలంలో కలప రవాణా జోరుగా సాగుతుంది. కలప వ్యాపారులు బరితెగించి గ్రామీణ ప్రాంతాల్లోని పచ్చని చెట్లను కలప కోసం నరికి వేయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని గుట్టలపై, గట్టులపై ఉన్న చింత చెట్లు, కానుక చెట్లు, మద్ది చెట్లు, నేరేడు చెట్లు, వేప చెట్లు మొదలగు వాటిని నరికి తమిళనాడు రాష్ట్రానికి, కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారు. దీనికి తోడు స్థానికంగా ఉన్న రంపం మిల్లులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పోయి ఎడారి వాతావరణం కనిపిస్తుంది. ఈ కారణంగా పర్యావరణం సమతుల్యత దెబ్బతింటున్నది చెట్లపై ఆవాసాలు ఏర్పరచుకుని ప్రకృతిలో భాగమైన పక్షులు కనుమరుగైపోతున్నాయి. చెట్లపై ఆధారపడిన మూగజీవాలు ఆహారం దొరక్క గ్రామీణ ప్రాంతాల్లోని పంట పొలాలపై దాడులు చేస్తున్నాయి. ఈ విధంగా అక్రమ కలప వ్యాపారుల వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాక పచ్చదనం పోయి వాతావరణంలో అసహజ మార్పులు కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న వి.కోట మండలంలో ఉన్న ఫారెస్ట్ అధికారులు ఈ అక్రమ కలప రవాణాపై దృష్టి సారించడం లేదు ప్రతిరోజు వి.కోట మండలంలోని తూర్పు గ్రామాల నుండి టన్నులకొద్దీ కలప పట్టపగలే పట్టణ నడిబొడ్డున రవాణా అవుతున్నాయి. ఫారెస్ట్ ఠానా వి.కోట అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్నప్పుడు అక్రమ వ్యాపారం సాగేది కాదు ఇప్పుడు ఇక్కడున్న ఫారెస్ట్ ఠానాను కస్తూరి నగరంకు మార్చారు. పలమనేర్ రేంజ్ అధికారి ఆదేశాలతో అనధికారికంగా సిబ్బంది వీకోట మీదుగా వెళుతున్న అక్రమ కలప రవాణా దారుల నుండి వసూళ్లకు పాల్పడి జేబీలు నింపుకుంటున్నారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు వసూళ్ల మాయలో కలప కనుమరుగౌతున్నది. పట్టించుకునే వారే కరువయ్యారు.వి.కోట ఫారెస్ట్ సెక్షన్ అధికారి పలమనేర్ రేంజ్ అధికారి కనుసన్నుల్లో అక్రమ వసూళ్లు జోరందుకున్నాయని మండలంలో జోరుగా ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. వీరి వ్యాపారం మూడు పూలు, ఆరు ఫలాలుగా సాగిపోతుంది. ఇకనైనా ఫారెస్ట్ అధికారులు ఈ అక్రమ కలప పైన ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.






# ఘనంగా రాజాశ్రీ బిర్లాజీ జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పీసీ.రాయుల ఆధ్వర్యంలో పద్మభూషన్ రాజాశ్రీ బిర్లాజీ జన్మదిన వేడుకలు ఆదివారం గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అధికార ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి, నేతలు ఆజయ్ కుమార్, జల్లి మదుసూధన్, వరప్రసాద్, హాజరై కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వెయ్యి మంది పేదలకు అన్నదానం చేశారు.

డాక్టర్ పీసీ.రాయులు మాట్లాడుతూ ప్రపంచలోని 39 దేశాలలో బిర్లా వారి కంపెనీలు ఉన్నాయని, తద్వారా లక్షలాది మంది ఉద్యోగులు ఉపాధి పొందుతున్నారన్నారు. అలాగే వారి పూర్వీకులు దేశానికి కూబడా సేవ చేశారని తెలిపారు. ట్రస్ట్ గత 20 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ బడుగు బలహీనవర్గాల వారికి, మహిళలకు, విద్యార్థులకు చేయూతనిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, ఉమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఏసీ నూతన అధ్యక్షులుగా ఆంజనేయులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

తిరుమల తిరుపతి దేవస్థానం జేఏసీ నూతన అధ్యక్షులుగా కే.ఆంజనేయులు ఎన్నుకున్నారు. టిటిడి ఉద్యోగుల జేఏసీ సమావేశం ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అనంతరం టిటిడి జేఏసీ నూతన అధ్యక్షులుగా కే.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా విజయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి గా రత్నం, ఉపాధక్షుడు బెల్లం కొండ ప్రసాద్ ప్రమాణ స్వీకారాం చేశారు. అనంతరం నూతన అధ్యక్షులను కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు.

# శిఖండి మూవీ టీజర్ ప్రీ రిలీజ్ కార్యక్రమం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

చిత్తూరు నగరంలోని నాగయ్య కళాక్షేత్రంలో శిఖండి మూవీ టీజర్ ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని ఆదివారం ఆ సినిమా హీరో, దర్శకుడు కోడి కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్ కటారి హేమలత, ప్రముఖ సామాజికవేత్త పార్థసారథి నాయుడు, కింగ్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎస్ఎస్కే రాజా, శిఖండి సినిమా నటులు చంద్రశేఖర్ శ్రీనివాసులు ఏకే మురుగ, ఫైరోజ్ ఖాన్, రమేష్, గంజి రామమూర్తి, ఇతర నటీనటులు అధిక అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.



# మొగిలి ఘాట్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ ఇంటర్సెప్టర్ వాహనం

**ఇంటర్సెప్టర్ వాహనం ఏర్పాటుతో వాహనాల వేగాన్ని పర్యవేక్షించడం మాత్రమే కాకుండా, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది**

**ప్రాణాలు విలువైనవి. వేగాన్ని నియంత్రించండి..**

**సురక్షితంగా గమ్యం చేరుకోండి.**

**ప్రతీ ప్రయాణం ప్రారంభం, సురక్షిత ముగింపు మీ చేతుల్లోనే ఉంది**

**ప్రతి వేగానికి ఒక మూల్యం ఉంది.. ఆ ధర మీ ప్రాణం కావచ్చు**

**రోడ్డు భద్రతా నియమాలు మీ సురక్షిత ప్రయాణానికి రక్షణ కవచం**

**వేగం కేవలం మీ గమ్యం వైపు తీసుకెళ్ళడమే కాదు, అది ప్రమాదాలను సమీపంలోకి తీసుకువస్తుంది**

**మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం చట్టానికి వ్యతిరేకం కాదు, అది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరం**

**చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు**






**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలంలోని మొగిలి ఘాట్ రోడ్డులో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు తమ విలువైన ప్రాణాలు రోడ్లపై పోగొట్టుకుంటున్నారు. ఈ ప్రమాదాల ప్రధాన కారణం వాహనాల వేగం. వాహనదారులు ఘాట్‌లో నిర్దిష్ట వేగ పరిమితి కంటే ఎక్కువగా డ్రైవ్ చేయడం వల్ల తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నియంత్రించడానికి మరియు ప్రజల ప్రాణాలను రక్షించడానికి జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు మొగిలి ఘాట్ ప్రాంతంలో వాహనాల వేగాన్ని పర్యవేక్షించడానికి ఒక 'ఇంటర్సెప్టర్ వాహనం'ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వాహనం ప్రత్యేకంగా వాహనాల వేగాన్ని కొలిచే అత్యాధునిక పరికరాలతో అమర్చబడి ఉంది. 40 కిమీ/గం పైగా వేగంతో వెళ్ళే వాహనాలను ఈ ఇంటర్సెప్టర్ వాహనం ద్వారా గుర్తించి, పోలీసు సిబ్బంది వారికి జరిమానా విధించడం జరుగుతుంది. దీని ద్వారా మొగిలి ఘాట్ ప్రాంతంలో ప్రమాదాలను తగ్గించవచ్చు. ఇంటర్సెప్టర్ వాహనం ఏర్పాటుతో వాహనాల వేగాన్ని పర్యవేక్షించడం మాత్రమే కాకుండా, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, సురక్షితంగా ప్రయాణించడం అనేది అత్యంత ముఖ్యమని చిత్తూరు ఎస్పీ సూచించారు. రోడ్డు భద్రతా సూచనలతో కూడిన సంకేతపతకాలు వివిధ పాయింట్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఘాట్ ప్రాంతంలో ట్రాఫిక్ పెట్రోలింగ్ టీమ్‌లు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం అందించే ఏర్పాట్లు చేశామనానరు. డ్రైవర్‌లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడానికి చిత్తూరు పోలీసులు తరచుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రయాణీకులు ఎప్పటికప్పుడు సీటు బెల్టులు ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చునని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించడం అనేది అత్యంత ముఖ్యమైన రక్షణ చర్య అని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, పోలీసులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

మొగిలి ఘాట్‌లో జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఈరోజు నుండి ప్రారంభించిన ఈ ఇంటర్సెప్టర్ వాహనం ఘాట్ ప్రాంతంలో రోడ్డు భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వేగం నియంత్రణతో పాటు, వాహనదారులకు సరైన అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.




## శాంతి భద్రత పరిరక్షణకు ప్రజల సహకరించాలి : డీఎస్పీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని వట్రపాలెం లో జిల్లా యస్ పి ఆ దేశాలతో ఆదివారం నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో కార్డన్ చర్చ్ నిర్వహించి వాహనాలను తనిఖీ చేసి పత్రాలు సరైన పత్రాలు లేని 12 మోటరు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు ఆనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు సూళ్లూరుపేట పట్టణ ప్రజలు సహకరించాలని అన్నారు అది విధంగ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఎవరైన కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అంతే కాకుండా మాదక ద్రవ్యాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే కాకుండా పోన్ల ద్వార కొంత మంది కేటు గాళ్ళు పొన్ చేసి మీకు లోన్ లాటరీ పేర్లుతో మీకు డబ్బులు వచ్చాయి. మీ పోన్‌కి ఓటిపి నెంబరు చెప్పమంటారు. మీరు పొరపాటున నోరు జారితే మీ అకౌంట్లో ఉన్న సొమ్ములు పోతాయి అని వారికి అవగాహన కల్పించారు. వీరితో పాటు సూళ్లూరుపేట సీఐ మురళి క్రిష్ణా నాయుడుపేట సీఐలు సూళ్లూరుపేట ఎసై బ్రహ్మానాయుడు 'తడ దొరవారిసత్రం పెల్ల కూరు ఓజిలి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పీఎంపీ సెంట్రల్ మీటింగ్ హాల్లో నూతన కార్యవర్గం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పీఎంపీ భవన్ జైపూర్ రాజస్థాన్ పీఎంపీ సెంట్రల్ మీటింగ్‌లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం.పీఎంపీ జాతీయ అధ్యక్షులుగా ముఖేష్ అగర్వాల్, రాజస్థాన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వీ.బీ.టి.రాజు, ఆంధ్ర ప్రదేశ్ జాతీయ కోశాధి కారి సీ.ఎస్.రావు, గుజరాత్ జాతీయ ఉపాధ్యక్షులు తోరాటి ప్రభాకర్ రావు, ఆంధ్రప్రదేశ్. జాతీయ సహాయ కార్యదర్శి కృష్ణమ్మగారి జనార్దన్, ఆంధ్ర ప్రదేశ్ పీఎంపీ సెంట్రల్ మీటింగ్ జైపూర్‌లో వారిని నూతనంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వారందరికీ పూలహారాలతో న్మానించారు.




## పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పు సమంజసం కాదు

### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు రాష్ట్ర ఆవిర్భావానికి తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరుతో హైదరాబాదులో ఉన్న యూనివర్సిటీని సూరవరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చడం సమంజసం కాదని, ఈ మార్పు ఆర్యవైశ్యులలో ఆందోళనరేకిచ్చిందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు. ఆదివారం శ్రీవారి సన్నిధిలో ఓ కార్యక్రమానికి టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాలలో అధికారం కోసం, సీఎం పీఠం కోసం, పాకులాడే రాజకీయాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఉన్న పొట్టి శ్రీరాములు యూనివర్సిటీని సురవరం ప్రతాపరెడ్డి పేరుతో ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించడం విడ్డూరం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్న వాటి మీద దృష్టి సాలించకుండా. ఇలాంటి పేరు మార్పులకు ప్రయత్నించడం సరికాదని పేర్కొన్నారు.

అలాగే ఆంధ్ర రాష్ట్రంలో తిరుమల శ్రీవారి లడ్డుల్లో నెయ్యికి బదులు జంతువుల కొవ్వు కలిపారని, ప్రచారం చేస్తూ యావత్ శ్రీవారి భక్తుల్లో మనోభావాలను దెబ్బతీయడం సరి కాదన్నారు. లడ్డూలో కల్తీ విషయంపై సమగ్రమైన టెస్ట్ నిర్వహించి కల్తీ వాస్తవం అయితే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అన్నారు. ఇది విస్మరించి అధికారపక్షం ప్రతిపక్షాలు స్వామి వారి ప్రసాదం పై నిరవంతర ప్రచారం సాగిస్తూ మరింత ఆందోళన కలిగించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కల్తీ లడ్డు విషయమై ల్యాబ్ ద్వారా కరెక్ట్ చేయించి తప్పు జరిగి ఉంటే సమగ్ర విచారణతో చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండికుర్తి నరసింహులు, సంఘ సభ్యులు ఆయనను శాలువతో ఘనంగా సత్కరించారు.



## సీఎం సహాయనిధికి జివిఆర్ ఇన్ఫ్రా సంస్థ రూ.కోటి విరాళం

గూడూరు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని జివిఆర్ ఇన్ఫ్రా సంస్థ వరద బాధితులకు సహాయర్థం కోటి రూపాయల చెక్‌ను ముఖ్యమంత్రికి అందజేశారు. గూడూరు డివిజన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే జివిఆర్ ఇన్ఫ్రా సంస్థ అధినేతలు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్‌తో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని సచివాలయం నందు కలసి విరాళం చెక్‌ను అందచేశారు. జివిఆర్ ఇన్ఫ్రా అధినేతలు కొండెపాటి గంగాప్రసాద్, రాజులు చెక్కును అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన జివిఆర్ ఇన్ఫ్రా ప్రతినిధులను సిఎం చంద్రబాబు అభినందించారు.

# భవిష్యత్తు దిశగా నడిపించేది ఉపాధ్యాయుడే

## - ఎంపీ మద్దిల గురుమూర్తి



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: మన భారతీయ సంప్రదాయంలో తల్లిదం డ్రులు తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. ఆచార్య దేవోభవ అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. మన తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసు నడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గినట్లనిపించినా. మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారు. సరైన దారిలో నడిపిస్తారు. అందుకే గురువును మించిన దైవం లేదంటారాని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. తన స్వగ్రామమైన ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామం ఉపాధ్యాయుడు గుమ్మడి మురళి ఇటీవల సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ఎక్సెన్స్ అవార్డ్ పొందిన సందర్భంగా తన ఆఫీసులో శాలువాతో సత్కరించారు. మన్నసముద్రం గ్రామం హర్షించదగిన విషయం అని కొనియాడారు. సన్మాన గ్రహీత గుమ్మడి మురళి మాట్లాడుతూ.. మహోన్నతమైన ఈ వృత్తిలో విద్యార్థులు సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని. అభినందనలు తెలిపిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# లడ్డూలను అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## -హిందూ జనజాగృతి సమితి డిమాండ్

తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయిన తిరుమల శ్రీవారికి అత్యంత ప్రీతికరమైన లడ్డు ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని "హిందూ జనజాగృతి సమితి" రాష్ట్ర సమన్వయకర్త చేతన్ గాడి డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో వాడే స్వచ్ఛమైన నెయ్యికి బదులు,ఆ నెయ్యిలో పంది కొవ్వు,ఆవు కొవ్వు, చేప నూనె కలిపి కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైయస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీవారి లడ్డూల తయారీ కాంట్రాక్టును క్రైస్తవ సంస్థకు ఇచ్చారని, అదేవిధంగా ఆలయ నిర్వహణ కమిటీలో క్రైస్తవులను నియమించారని ఈ సందర్భంగా




గుర్తు చేశారు. ఇదే రీతిన గత వైసిపి ప్రభుత్వంలో తిరుమలలో అన్య మతస్తుడైన జగన్ తన సొంత మనుషులను టీటీడీ చైర్మన్,ఈఓ లుగా నియమించారని అన్నారు. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ వారు ఎలాగైతే హిందువులపై,హిందూ ఆలయాలపై దాడి చేశారో.. అదే విధంగా గత వైసిపి పాలనలో హిందువులను భ్రష్టు పట్టించేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో ఇలాంటి అవినీతిపై,హిందూ వ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కల్తీ నెయ్యి విషయాన్ని ప్రపంచానికి తెలియజేసి మంచి పని చేశారని అభినందించారు. అంతటితో వదలకుండా జరిగిన కల్తీ నెయ్యి పాపంలో దోషులు ఎవరనే దానిపై సిట్ విచారణ జరిపించ దానికి హిందూ సమాజం మొత్తం స్వాగతిస్తున్నామన్నారు. టిటిడిని ఆర్థిక పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన ప్రకారం "జాతీయ సనాతన ధర్మ రక్షణ బోర్డు" ఏర్పాటు చేసి, దేవాలయాల వ్యవస్థ మొత్తం ఆ బోర్డుకు అప్పచెప్పాలన్నారు. ఈ బోర్డులో రాజకీయ ప్రమేయం లేకుండా ధార్మిక వేత్తలు, హిందూ సంస్థల నాయకులు, ఆధ్యాత్మికవేత్తలతో పాటు, శ్రీవారి భక్తులు ఉండా లన్నారు. సమావేశంలో "హిందూ ఉపాధ్యాయ సమితి" అధ్యక్షుడు మహేష్ దేగల,హిందూ సంఘటన ఏక్తా మోచ్ నుండి వినోద్, రాష్ట్రీయ శివాజీ సేన నుండి శ్రీనివాస్ ఆచారి,సనాతన హిందూ సంఘ్ నుండి నందికొండ రమేష్,విశ్వహిందూ పరిషత్ నుండి రమాదేవి పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు

చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు అందరూ సమిష్టిగా కృషిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాలు పురస్కరించుకుని, స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా చేనేత సంచుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మార్కెట్ నందు కూరగాయలను కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులకు గుడ్డ బ్యాగులను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా ప్రజలు అందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని వదిలి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ బ్యాగులను వినియోగించాలని, భావితరాల భవితకు అందరూ సహకరించాలని సూచించారన్నారు. కావున మనమందరం దేశ ప్రధాని సూచనల మేరకు ప్లాస్టిక్ వినియోగాన్ని వదిలి, గుడ్డ బ్యాగులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బిజెపి నాయకులు, దుర్గా రామకృష్ణ, రామభద్ర, రాష్ట్ర మైనార్టీ మోర్చ నాయకులు సంషీర్ భాష, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు

కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కించారు. మొత్తం ఆదాయం ఒక లక్ష 55 వేల 890 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పెళ్లై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు, రాజశేఖర్ భక్తులు పాల్గొన్నారు.



# జీఓ 91 ప్రకారం పోస్టులను అప్ గ్రేడ్ చేయాలి

## - ప్రభుత్వానికి డీఈఓ పూల్ భాషా పండితుల వినతి

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్ : జీవో నెంబర్ 91 ప్రకారం తమ పోస్టులను అప్ గ్రేడ్ చేసి న్యాయం చేయాలని డీఈఓ పూల్‌లో ఉన్న భాషా పండితులు కోరారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం స్థానిక విజయం డిగ్రీ కళాశాల సమావేశ మందిరం లో డీఈఓ పూల్ తెలుగు, హిందీ భాషా పండితుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ పూల్ ఉపాధ్యాయుల అసోసియేషన్ కన్వీనర్ సమిత్ మాట్లాడుతూ డీఎస్సీ - 2008 లో అప్ గ్రేడ్ అయిన భాషా పండితుల పోస్టులకు తాము ఎంపికయ్యామని పేర్కొన్నారు. అయితే అధికారుల అనాలోచిత విధానాల కారణంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పాఠశాలల్లో ఖాళీలను చూపక పోవడంతో 70 మంది వరకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. నాటి నుంచి నేటి వరకు గత 5 సంవత్సరాలుగా తమకు శాశ్వతంగా పాఠశాలలను కేటాయించకుండా వర్క్ అడ్జస్టెమెంట్ పేరుతో ఏడాదికో పాఠశాలలో పనిచేయాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ కారణంతో తాము బదిలీలలతో పాటు పదోన్నతుల్లోనూ తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ - 91 ప్రకారం తమ పోస్టులు మరొక్కసారి క్రమబద్ధీకరించి తమకు న్యాయం చేయాలని కోరారు. అప్పటివరకు డిఇఓ పూల్ భాషా పండితులు ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించు కోవడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా ఈ సమావేశంలో డీఈఓ పూల్ భాషా పండితుల అసోసియేషన్ నాయకులు కమలనాథ్, సభాపతి, సామినాథ్, దినకర్ తో పాటు 50 మందికి పైగా డీఈఓ పూల్ భాషా పండితులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ మన్‌కీ బాత్‌లో పాల్గొన్న బీజేపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినెల చివరి ఆదివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర



కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు తిలకించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ..కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఇటీవలే 100 రోజులు పూర్తైంది. ఆ తర్వాత మన్ కీ బాత్ 114వ ఎపిసోడ్ ద్వారా దేశ ప్రజలు ముందు ప్రచారం అయ్యిందని, ప్రధాని నరేంద్ర మోదీ. ఆయన మూడోసారి ప్రధాని అయ్యాక ఇది 4వ ఎపిసోడ్. ఈ సందర్భంగా ఆయన కొన్ని కీలకమైన అంశాలను దేశ ప్రజలతో ప్రస్తావించి పలు చేతి వృత్తులు కళాకారులను ఆయన అభినందించారని, మంకీ బాత్ కార్యక్రమాన్ని దూరదర్శన్ ద్వారా ప్రచారం చేస్తున్న ఛానల్ లోని సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా అభినందించారు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం 10 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారని, మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలందరూ ప్రపంచంలో జరుగుతున్న సంగతులను ఒకే వేదిక చూడగలుగుతున్నారని, తమ బిజెపి నాయకులు కూడా మన్ కి బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వీక్షించి అందులో వచ్చే విషయసంచికను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు కలెక్టరేట్ నందు



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంతో పాటు నియోజక వర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## తిరుమలని అపవిత్రం చేసిన వైసీపీ - టిడిపి నేత ఎం సుబ్బయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పవిత్రమైన తిరుమలని వైసీపీ అప విత్రం చేసిందని టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం సుబ్బయ్య అదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ పెద్దలు తిరుమలను ఒక పుణ్యక్షేత్రంగా కాకుండా సొంత సామ్రాజ్యంలా భావించారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో లడ్డూపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయని. అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దలకు. టీటీడీ పాలక మండలికి. జగన్ ఆత్మబందువైన అప్పటి ఈఓ ధర్మారెడ్డికి అవేమీ చెవికెక్కలేదని విమర్శించారు. లడ్డూలు. ఇతర ప్రసాదాలు తయారీలో వాడుతోంది కల్తీ నెయ్యి అని



తెలిసి కూడా కొనుగోలు చేయడం దుర్మార్గం అన్నారు. సాక్షాత్తు గోవిందుడికే ఘోర అపచారం తల పెట్టినవారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నరాల బలహీనతకు: అపోలోలో మెరుగైన వైద్యం

### - డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాసన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** జనాభాలో కనిపించే న్యూరోడెజెనరేటివ్ పరిస్థితులు సాధారణంగా వృద్ధ జనాభాను ప్రభావితం చేసే పరిస్థితులు. ముఖ్య లక్షణాలు జ్ఞాపకశక్తి, భాష, దృశ్యమానత కార్యనిర్వాహక ప్రణాళిక నిర్ణయం తీసుకోవడం ఇబ్బందులు అనారోగ్యం తీవ్రతలో అభివృద్ధి చెందుతున్నప్పుడు కనిపించే వివిధ ప్రవర్తనా మానసిక లక్షణాలు. మెదడు యొక్క పి ఈ టి స్కానింగ్ వంటి కొత్త రోగనిర్ధారణ పద్ధతులు ముందుగా, మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణలో సహాయపడతాయి. నివారణ చర్యల గురించి జ్ఞానాన్ని పెంచడంతో పాటు, అల్జీమర్స్ వ్యాధి ప్రారంభంలో యాంటీ-అమిలాయిడ్ మోనోక్లోనల్ యాంటీబాడీస్ డిమెన్షియాలో కనిపించే న్యూరోసైకియాట్రిక్ సమస్యలను నిర్వహించడానికి వివిధ కొత్త మందులు వంటి కొత్త చికిత్సా ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు అపోలో వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాసన్ తెలిపారు. ఆదివారం స్థానిక సుందరయ్య వీధిలోని అపోలో క్లినిక్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాసన్ మాట్లాడుతూ మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి పరిస్థితులకు





చికిత్స చేయడంలో కూడా చికిత్సలో ప్రధాన మార్పులు సంభవించాయి, ఇది సాధారణంగా 20-50 సంవత్సరాల వయస్సు గలవారిని ప్రభావితం చేస్తుంది, చాలా వైకల్యాన్ని కలిగిస్తుంది. ఈ మందులలో సిడి -20 మోనోక్లోనల్ యాంటీబాడీస్ మరియు అనేక ఇతర వ్యాధిని సవరించే మందులు ఉన్నాయి. మస్తీనియా గ్రావిస్ సాధారణంగా కనిపించే డయాబెటిక్ న్యూరోపతి వంటి పెరిఫెరల్ పాలీన్యూరోపతి వంటి ఇతర సాధారణ పరిస్థితులకు కూడా మెరుగైన నిర్వహణ ఎంపికలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.



# సీఎంఆర్ లక్కీడ్రా విజేత ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దసరా, దీపావళిని పురస్కరించుకొని వీవీ మహల్ రోడ్డులోని సీఎంఆర్ షాపింగ్ మాల్లో ఆదివారం రాత్రి లక్కీడిప్ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. షోరూం అధినేత మా ఊరి వెంకటరమణ ఆధ్వర్యంలో చేపట్టిన లక్కీ డ్రాలో వివి మహల్ అధినేత పురందేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేత ను ఎంపిక చేసి విజేత సాగర్ కు స్కూటర్ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసవా దీపావళి పండుగలను పురస్కరించుకొని సీఎంఆర్ ప్రత్యేక ఆఫర్లతో పాటు రూ.500లకు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి కూపన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈమేరకు ప్రతి రోజూ డ్రా ద్వారా బహుతులు ఇవ్వడమే కాక ప్రతి ఆదివారం లక్కీడిప్ ద్వారా విజేతను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే నవంబర్ 2వ తేదీన బంపర్ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేసి కారును బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ స్టోర్ మేనేజర్ బాలకృష్ణ, ఏఎస్ఎం రవిశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టౌన్ బ్యాంక్ మహాజనసభ

### - డిప్యూటీ రిజిస్టర్ ఓ ఎస్ డి నారాయణమ్మ

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు టౌన్ బ్యాంకు సర్వజన మహాసభ ఆదివారం స్థానిక గిరింపేట బ్రాంచ్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో చిత్తూరు టౌన్ బ్యాంక్ డిప్యూటీ రిజిస్టర్ ఓ ఎస్ డి నారాయణమ్మ ఆడిట్ రిపోర్టును బ్యాంకు సభ్యుల ముందు ఉంచారు. ఆడిట్ రిపోర్టును చర్చించిన తర్వాత సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది టౌన్ బ్యాంక్ డిపాజిట్ దారులు పాల్గొన్నారు. ఆడిట్ అప్రూవల్ కోసం ప్రతి సంవత్సరం జమా ఖర్చులను అప్రూవల్ కోసం పంపనున్నట్లు తెలిపారు.





# భక్తులతో కిటకిటలాడిన బోయకొండ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరి అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు నిండినది.ఆదివారంసెలవు రోజు కావడం తో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు.భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం త్రాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పెదబోగము చిన్న బోగము సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం సందర్శించారు. పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్ తన సిబ్బంది తో అమ్మవారిని దర్శించుకొని,కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప, సుధాకర్, రాము, చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, మణి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.



## మోదీ మన్‌కి బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి మనస్సులోని భావాలను తెలిపే మన్‌కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నగర వాసులు ఆసక్తిగా తిలకించారు. నగరంలో 30శక్తి కేంద్రాల ద్వారా మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. మన్ కీ బాత్ కార్యక్రమం స్ఫూర్తిదాయకమంటున్నారు. ఈ కార్యక్రమంలో మోడీ ప్రసంగంలో అనేక విషయాలను తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, మహిళా మోర్చా విగ్రహాల కళ్యాణి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, పనిభూషణ రెడ్డి, చంగల్ రాయలు, రామకృష్ణ, సుభద్రమ్మ పాల్గొన్నారు.

## గురువులను సత్కరించిన పూర్వవిద్యార్థులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో 1990–1991 పదవ తరగతి పూర్వవిద్యార్థులు అపూర్వ కలయిక జరిగింది.అప్పటి పాతజ్ఞాపకాలు స్మరించుకుంటూ ఎక్కడో,పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము అనే పాటలాగ,గత పాతజ్ఞాపకాలు స్మరించుకుంటూ, తమకొంటేచేష్టలను గుర్తుచేసుకుంటూ సందడి చేశారు.ముప్పై సంవత్సరాల క్రితం ఆలోచనలు పంచుకుంటూ,ఎక్కడెక్కడో తమ పనులు చేసుకుంటూ,ఉద్యోగ బాధ్యతలు చేసుకుంటూ సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకున్న నాటి యువతరం,అదే తడువుగా అప్పటి ఉపాధ్యాయులైన వెంకటపతి, చంద్రశేఖర్‌లతో తరగతిలో జరిగిన సంఘలను స్మరించుకుంటూ, మాటామంతి నిర్వహించుకున్నారు.అనంతరం తమ గురువులను సన్మానించారు.

## ఆలయం వద్ద మురికి నీరు తొలగించరా



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో మురికి కాలువ పంచాయతీ వారు నిర్మించారు. అయితే ఆ మురికి నీరు ఆలయ వద్ద నిలిచిపోవడంతో మురికి నీరు తొక్కుకొని ఆలయంలోకి వెళ్లవలసి వస్తుంది . ప్రస్తుతం ఆలయం వద్ద గోవింద మాల ధరించిన భక్తులు, ఏపీ టూరిజం వారు ఆలయానికి వచ్చే భక్తులు ఆలయం ముందున్న మురికి నీరు తొక్కుకొని ఆలయంలోకి ప్రవేశించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా దేవస్థాన అధికారులు, పంచాయతీ అధికారులు స్పందించి కాలువలలో నిండిపోయిన మురికి నీరు తొలగించాలని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని భక్తులు గ్రామస్తులు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబుని కలిసిన ముస్లిం నాయకుడు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ ముస్లిం మైనార్టీ చిత్తూరు పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి సంధాని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసినాడు.

## క్రికెట్ సెలెక్టర్‌కు ఆర్థిక సహాయం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** నేషనల్ ఫిజికల్ హ్యాండీక్రాఫ్ట్ క్రికెట్ టీంకు ఎంపికైన టి నరేష్ కు టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ క్రమంలో ముని చంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలోని కొమరగుంట పంచాయతీకి చెందిన పెద్ద కొమరగుంట గ్రామంలోని టి నరేష్ క్రికెట్ టీంకు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చంగ్రాయిరెడ్డి, పచ్చికాపలం బూత్ కన్వీనర్ జయరాం రెడ్డి, ఇనాం కొత్తూర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పుత్తూరు ధర్మారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.



## ఎంజీఎం హాస్పిటల్స్ వైద్య శిబిరానికి విశేష స్పందన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ అద్వర్యంలో శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ రోటరీ క్లబ్ లో నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి దాదాపు 150 మందికి పైగా హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో హాజరైన ప్రతి ఒక్కరికి ఉచితంగా రక్త పరీక్షలు చెయ్యడమే కాకుండా బీపీ. షుగర్ పరీక్షలు. ఈసీజీ అవసరమగు మందులు కూడా ఉచితంగానే అందజేశారు. ముఖ్యంగా ప్రపంచ



హృదయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వివేక్ చైతన్య గుండె సంబంధిత వైద్యులు గుండెకు సంబంధించిన సూచనలు. సలహాలు ప్రత్యేకంగా తెలియజేసారు. డాక్టర్ దినేష్ ఎముకల సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ పవన్ ప్రజలకు కావలసిన వైద్య పరీక్షలు ఉచితంగానే చేసారు. అలాగే డాక్టర్ లక్ష్మి ప్రసన్న స్త్రీ సంబంధిత వైద్య నిపుణులు పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ ఎంజీఎం హాస్పిటల్స్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కాన్పులు ఉచితంగానే చేస్తారని తెలిపారు. రోటరీ క్లబ్ లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఎంజీఎం హాస్పిటల్స్ యాజమాన్యం నకు రోటరీ క్లబ్ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఆరోగ్య సలహాలకు వైద్య శిబిరానికి అవసరమగు సదుపాయాలు కల్పించిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రోటరీ క్లబ్ చుట్టు పక్కల గౌరవ పెద్దలు, శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ సభ్యులు. ఎంజీఎం హాస్పిటల్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** సర్వేంద్రియానాం నయనం ప్రధానం దృష్టి దోషాలను తొలి దశలో గుర్తించి వారికి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారి ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం హర్షణీయమని కార్వేటి నగరం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ హనుమంతప్ప అన్నారు. స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ, రాచపాళెం, తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారి సంయుక్త సహకారంతో కార్వేటినగరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ ఆసుపత్రి వైద్యులు, సహాయక సిబ్బంది, పాల్గొని శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో కార్వేటి నగరం పరిసర గ్రామాల నుంచి 230 మంది హాజరై ఉచితంగా కంటి వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా 57 మంది కాట్రాక్ట్ ఉన్న రోగులను గుర్తించి వారికి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి తిరుపతి వారి ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ సభ్యులు డైట్ లెక్చరర్ చెంగల్రాజు, వడమాలపేట వ్యవసాయ అధికారి విజయకుమార్, ట్రాన్స్కో డి ఈ ఎం తులసి రామ్ తదితరులు పాల్గొని శిబిరానికి హాజరైన వారికి భోజన వసతి ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ శిబిరంలో జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పుత్తూరు శాఖ అధ్యక్షులు భాస్కర్ రాజు, కార్వేటి నగరం వ్యవసాయ విస్తరణ అధికారి హేమాద్రి, అరవింద్ కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ దిలీప్, కార్వేటి నగరం మరియు చుట్టుపక్కల ప్రాంత గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు. శిబిరంలో ఎంపికైన 35 మందికి రేపు శస్త్ర చికిత్సలు నిర్వహించనుండగా 22 మందికి మంగళవారం రోజు శాస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. శత్రు చికిత్సకు ఎంపికైన వారందరినీ రవాణా సౌకర్యంతో తిరుపతి శ్రీ అరవింద్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా శాస్త్ర చికిత్స మందులు అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని కార్వేటినగరంలో ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.





## వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తాం - అధ్యక్షులు ఆర్ వి బాలాజీ

**పలమనేరు, మేజర్ న్యూస్:** ది బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 50వ మహాజన సభ జనతా బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.... 20 23 – 20 24 సంవత్సరపు వార్షిక నివేదిక వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. మన సూపర్ బజార్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ వినియోగదారులకు కావలసిన అన్ని నిత్యవసర వస్తువులను వ్యాపారం నిర్వహించుచు వినియోగదారులకు మెరుగైన సేవలందించు దృక్పథంతో మన సూపర్ బజార్ వ్యాపారం దినదినాభివృద్ధికి చెందుతూ రాష్ట్రంలోని సూపర్ బజార్లో ఉత్తమమైన 2023–2024 సంవత్సరంలో రూ24,81,70,593,.99లు అమ్మకాలు జరిపి నికర లాభం రూ, 1,06,18,264,.35 లో గడిచిందని తెలుపుటకు సంతోషిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ప్రారంభమున 14,083 మంది సభ్యులతో రూ :34,59,065, షేరు ధనము క్రింద నిల్వ ఉండి ప్రస్తుత సంవత్సరంలో 738 మంది కొత్త సభ్యులుగా చేరడమైనది. ఈ సంవత్సరమున14,821 మందితో రు :36,82,865 నిల్వయున్నది. ప్రస్తుత సంఘం సొంత నిధులతో వ్యాపార నిర్వహణ జరుపబడుచున్నదని తెలియజేయుటకు మాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ విధముగా రాష్ట్రంలోనే సొంత నిధులతో నడపబడుచున్న సంస్థ మన డొక్కటేనని తెలుపుట సంతోషిస్తున్నామన్నారు. ప్రస్తావన సంవత్సరాభమున రూ:94,30,292లు స్టాక్ నిల్వ ఉండి ఈ సంవత్సరంలో రూ:24,30,70,808, 19 లో కొనుగోలు చేయబడి రూ :24,81,70,953, అమ్మకాలు గావించి రూ:2,35,07,858, సంవత్సరమున స్టాక్ నిల్వ ఉన్నది. మన సంఘం యొక్క ఆడిట్ 2023 – 2024 ఇంకను జరుగుచున్నది. మన సూపర్ బజార్ అభివృద్ధికి సహకరిస్తున్న వినియోగదారులకు సంఘం సభ్యులకు చిత్తూరు జిల్లా సహకార శాఖ అధికారి కి పలమనేర్ డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీస్ వారికి, ఏ అఖిలేష్ అండ్ కో చార్టెడ్ అకౌంట్ ఆడిటర్ వారికి, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి, డైరెక్టర్లకు, సంస్థ అధ్యక్షులు ఆర్.వి బాలాజీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్. వి బాలాజీ,వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సత్యమూర్తి,జగదీష్ కుమార్, శ్రీరాములు, అశ్రఫ్ అలీ, సెల్వరాజ్, శ్రీనప్ప రవి, కోటీశ్వరులు తదితరులు పాల్గొన్నారు.






# నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రతిరోజూ వ్యాయామం, నడకతోనే సంపూర్ణ ఆరోగ్య లభిస్తుందని, తద్వారా గుండెకు సంబంధించిన వ్యాధులు నివారించవచ్చని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం యూనిట్, ఎన్ఎస్ఎస్ అధికారులు తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం 5కె వాకథాన్ ను అమర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సేతురామ్ వి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.చందూలాల్, ముఖ్య వ్యక్తులు, అధికారులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ప్రజలకు గుండెపై అవగాహన పెంచడం కోసమే ఈ 5కే వాకథాన్ నిర్వహించామని తెలిపారు.

## పదవీ విరమణ చేస్తున్న ఎంపీడీఓను సన్మానించిన ఎన్జీఓలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పూర్వ ఎంపీడీఓ మరియు ప్రస్తుతం పాకాల ఎంపీడీఓగా పనిచేస్తూ ఆదివారం పదవీ విరమణ గావిస్తున్న ఎంపీడీఓ పి.ఎం.ఆర్.ప్రభాకర్, పూర్ణావతి దంపతులను చిత్తూరు జిల్లాపరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పలమనేరు నుండి ఏపీ ఎన్జీజీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, సంఘ సభ్యులు కుమార్, ఇంతియాజ్, పురుషోత్తం తదితరులు పాల్గొని వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు దుశ్శాలువతో కిరీట ధారణ చేసి, పుష గుచ్చం అందజేసి సన్మానించారు.

## నియోజకవర్గం ప్రజా సమస్యలు పరిష్కరించాలి: ఎంపీకి వినతి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని తిరుపతి ఎంపీ గురుమూర్తికి ఆదివారం సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళితులు. గిరిజనుల ప్రభుత్వ భూములను అమ్మకూడదు కొనకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ తెలుగుదేశం అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అతి తక్కువ ధరలకే కొని దళితులకు గిరిజనులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అదే విధంగా గిరిజనులపై అగ్రవర్ణాలు వారు దాడులు చేస్తున్నప్పటికీ పోలీస్ అధికారులు న్యాయం చేయడం లేదన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని పంచాయతీలకు ఎంపీ నిధులను కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.



# తంగేళ్లపాలెంలో ఉ వైద్యం

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలోని తంగేళ్ల పాలెం పంచాయితీలో ప్రభుత్వ గవర్నమెంటు పాఠశాలలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. తంగేళ్ల పాలెం సర్పంచ చెంచు కృష్ణం నాయుడు ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించారు. ఈసీజీ. షుగర్ టెస్ట్ బిపి పరీక్షలు నిర్వహించారు. ప్రతి పేషెంట్‌కి ఉచితంగా మెడిసిన్స్ అందజేశారు ప్రధానమైన సమస్యలు కీళ్ల నొప్పులు గ్యాస్ ట్రబుల్ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మెడిసిన్స్ అందజేశారు. ఒకటి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలకు నులిపురుగులకు మాత్రలు ఓవరాస్ ప్యాకెట్లు 50 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంచు కృష్ణం నాయుడు. మోహన్ నాయుడు. కిరణ్ నాయుడు, ధనమ్మ, సురేష్, పవన్, డాక్టర్ భరత్, భరత్ స్పెషాలిటీ హాస్పిటల్ బృందం పాల్గొన్నారు.



# తుఫాన్ సెంటర్లో మెడికల్ క్యాంప్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం తుఫాన్ సెంటర్‌లో పీపుల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం డాక్టర్ ఏడుకొండలు వారి మిత్ర బృందంతో కలిసి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు, ఈ మెడికల్ క్యాంపులో తిరుపతి మెటర్నటీ ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్ రాఘవరెడ్డి, ఎస్వీ దంత వైద్యశాల ఆస్పత్రి డాక్టర్ డాక్టర్ లక్ష్మి నారాయణ, ఈ ఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మృదుల తుఫాన్ సెంటర్ కాలనీ సంబంధించిన గిరిజనులు అనేకమంది మెడికల్ క్యాంపులో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య సంబంధి వ్యాధులకు సంబంధించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ..ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకొని నేడు పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ తరపున తాను తన మిత్రబృందం నేడు శ్రీకాళహస్తి తుఫాన్ సెంటర్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి తుఫాన్ సెంటర్ లో గిరిజన కాలనీలో కాలనీ వాసులకు ప్రముఖ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి కావలసిన మెడిసిన్ ఉచితంగా అందజేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సౌజన్యం మేరకు నేడు మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్లు మాట్లాడుతూ.. నేడు శారీరక శ్రమ పడకుండా, విలాసవంతంగా ఉండడానికి ,మనుషులు అలవాటు పడిపోయారని కాబట్టి అనేక రోగాలు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు శారీరక శ్రమ పడితేనే ఎటువంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు, ఇక వాతావరణ పరిస్థితుల్లో భాగంగా మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రభలుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి దోమతెరలు వాడుతూ వారి పరిసర ప్రాంతాలలో మురికి నీరు ఉండకుండా చూసుకోవాలని సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం జిఎంఆర్ శేఖర్ నాయుడు. షాకీర్ అలీ. ఎం మోహన్. రాజేశ్వరరావు. నంద, ముని సుబ్రహ్మణ్యం. రాజా. నాగరాజు. కేశవులు. షఫీ. హేమ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# నల్ల గంగమ్మ నుదర్శించుకున్న టిడిపి ఇన్‌చార్జ్ చల్లా

పుంగనూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మేక జామనపల్లి గ్రామంలో వెలిసి ఉండన శ్రీ స్వయంభు నల్ల గంగమును ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని వేడుకోవడం జరిగిందన్నారు ఆ దేవదేవుని ఆశీస్సులతో కూటమిప్రభుత్వం ప్రజలకు మంచి పనులు చేస్తూ ముందుకు సాగడం జరిగిందన్నారు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ చెప్పిన పథకాల్లో పెన్షన్ పెంచడం అన్నా క్యాంటీన్ ప్రారంభించడం ల్యాండ్ టైటిల్ రద్దు చేయడం జరిగిందన్నారు రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని మదనపల్లె రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ హోటల్ ను ప్రారంభించారు. ఎల్లవేళలా మంచి నాణ్యతతో కస్టమర్లకు భోజనం పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్వీటి బాబు, ప్రేమ్ కుమార్ నాయుడు, సి.వి.రెడ్డి పోలీస్ గిరి, మండల అధ్యక్షులు మాధవరెడ్డి న్యాయవాది వెంకట ముని జనసేన నాయకులు పగడాల రమణ , విరూపాక్షి, చైతన్య రాయల్ వడ్డెర సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి కలగడానికి అన్నదానం నిర్వహించండి

**-శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ పిలుపు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రానున్న అక్టోబర్ 2వ తేదీ బుధవారం "మహాలయ అమావాస్య" సందర్భంగా కీర్తిశేషులైన పితృదేవతలకు ఆత్మశాంతి, పుణ్యలోక ప్రాప్తి కలగాలంటే.. అత్యంత పుణ్యకార్యమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని శాంతస్ఫూర్తి సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ద్వారా పితృదేవతలకు ఆత్మశాంతి కలగడంతో పాటు వారి ఆశీర్వాదం మనకు కలుగుతుందని మన సనాతన ధర్మం తెలియజేస్తుందని అన్నారు. కావున ప్రతినెల అమావాస్య రోజున "శాంతస్ఫూర్తి సేవ ఫౌండేషన్"వారి ఆధ్వర్యంలో నిర్వహించు అన్నదాన కార్యక్రమానికి మీకు తోచిన విరాళాన్ని అందజేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. అన్నదాన కార్యక్రమానికి విరాళాన్ని అందజేసే దాతలు 9000469989 నెంబర్ కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా పంపవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు 9000469989(శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్) కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.

## ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాసులు బదిలీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవర శ్రీనివాసులు ప్రకాశం జిల్లా వినుకొండకు బదిలీ అయ్యారు. వాకాడు కు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఆర్వియు ప్రసాద్ రానున్నారు. వాకాడు ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన జయ రావు పదోన్నతి పై ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎక్సైజ్ శాఖకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వెళ్లారు. ప్రభుత్వం జనరల్ బదిలీలో భాగంగా స్టేషన్లోని సీఐ, ఎస్సై, ఇప్పటికే బదిలీలు అయ్యారు, త్వరలో కానిస్టేబుల్ కూడా బదిలీ లు అయ్యే అవకాశం ఉంది.

## భక్తులకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పెరటాసి మాసం రెండవ శనివారం సందర్భంగా టీటీడీ ఏఈవో కొనేటి సుబ్బరాజు తన మనవడు రూత్విక్ సాయి పేరున కపిలేశ్వర స్వామి ఆలయం వద్ద సుమారు 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకపిలేశ్వర ఆలయం సూపరింటెండెంట్లు కృష్ణవర్మ, జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ప్రకాష్, వెంకటేష్, మహేష్, సిబ్బంది ధర్మేంద్ర, మధు, శ్రీనివాస్, జీవిత పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వీడ్కోలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని ఆదివారం తిరుగుపయనమైన భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై.చంద్రచూడ్‌కి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లా అధికారులు సాదర వీడ్కోలు పలికారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న ఐసీసీ అధ్యక్షుడు జైషా

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఐసీసీ అధ్యక్షుడు జై షా దర్శించుకున్నారు. అదివారం రాత్రి నైవేద్య విరామం అనంతరం ప్రత్యేక ప్రత్యేక ప్రవేశ దర్శనంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



ధ్వజ స్తంభాన్ని స్పృశించి ఆలయ ప్రవేశం చేశారు.

దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు జైషాకు వేదశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనసేనాని పర్యటనను విజయవంతం చేద్దాం

### పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా నిలవండి : ఎమ్మెల్యే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ సమావేశం ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి హాజరై మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో అక్టోబర్ 3న తొలిసారి తిరుపతి పర్యటనకు విచ్చేస్తున్నారన్నా రు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో హిందువుల ఆరాధ్య దైవం శ్రీవారి లడ్డు ప్రసాదాలలో వాడే నెయ్యిని జంతుకొవ్వు, పంది కొవ్వు, చేపల నూనె కలగలిపి అపచారం చేశారని ఆరోపించారు. శ్రీవారికి జరిగిన అపచారా న్ని మన్నించాలని ప్రాయశ్చిత్త దీక్షను పవన్ కళ్యాణ్ చేపట్టారని తెలిపారు. తిరుమలలో ప్రాయశ్చిత్త దీక్ష విరమించేందుకు తిరుపతికి వపన్ కళ్యాణ్ వస్తున్నట్లు చెప్పారు. 1వతేది సాయంత్రం 3గంటలకు రేణిగుంట విమానా శ్రయంకు చేరుకుని 4గంటలకు అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు నిర్వహించిన నడకమార్గాన తిరుమలకు చేరుకుంటారన్నారు. 2వ తేదీ శ్రీవారిని దర్శించుకుంటారని తెలిపారు. దర్శనం అనంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్‌ను పరిశీలిస్తారన్నారు. 3వ తేది సాయంత్రం 3గంటలకు తిరుపతిలో జరిగే వారాహి బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు జనసైనికులు, వీరమహిళలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, రాయలసీమ జనసేన కోకన్వీనర్ రాందాస్ చౌదిరి, జనసైనికులు, వీర మహిళలు, పవన్ అభిమానులు పాల్గొన్నారు.



**ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా నిలవాలి...** పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష విరమణకు ముందు పలు కార్యక్రమాలు నిర్వహించాలని జనసేన పార్టీ పిలుపునిచ్చింది. 30వ తేది రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని, అక్టోబర్ 1న ఓం నమోనారాయణాయ అనే మంత్రాన్ని ఆలయాలు, యోగకేంద్రాల్లో జపించాలని, 2న నగరసంకీర్తన, 3న ఆలయా ల్లో భజనలు చేసి పవన్ కళ్యాణ్ ప్రాశ్చిత్తదీక్షకు మద్దుగా నిలవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.

## సముద్ర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించిన శ్రీ వేమ విద్యార్థులు

### స్వచ్ఛతహె సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల భాగస్వామ్యం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** స్వచ్ఛతహే సేవా కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట శ్రీ వేమ విద్యార్థులు వాకాడు మండలం తూపిలిపాళెం సముద్ర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఆదివారం తొలగించారు.శ్రీ వేమ,టిఎంఆర్ విద్యా సంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన 60 మంది ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు సముద్రతీరంలోని ప్లాస్టిక్ కవర్లు, బాటిల్లు,ఇటీవల వినాయక నిమజ్జనంలో ఏర్పడ్డ వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా తూపిపాళెం సముద్రం తీరాన చెత్తా, చెదారాలు పేరుకుపోవడంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా బాధ్యతగా వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు






సహాయ, సహకారాలు అందించి, ప్రోత్సహించిన స్థానిక పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విభాగం భాగస్వామ్యంతో ఇప్పటికే పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెగా మెడికల్ క్యాంపులు,రక్తదాన శిబిరాలు నిర్వహించామని, విద్యార్థి దశ నుండి సేవాభావం పెంపొందేలా ఎన్ఎస్ఎస్ యూనిట్‌ని ప్రారంభించామని తెలియజేసిన మనోహర్ రెడ్డి కాలుష్య రహిత సమాజం కోసం సముద్ర తీర ప్రాంతంలో తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ నరేంద్ర రంజిత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సురేంద్ర, సుప్రియ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుపతిలో అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు

### అభివృద్ధికి ప్రతి వ్యాపారవేత్త సహకరించాలి

### వీఎన్‌ఐ ఆధ్వర్యంలో వ్యాపారవేత్తల సమ్మేళనంలో కేవీపీ రమేష్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ఇందుకోసం ప్రతి వ్యాపారవేత్త సహకరించాలని బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవిపి రమేష్ అన్నారు. బిఎన్ఐ ఆధ్వర్యంలో అతిపెద్ద వ్యాపారవేత్తల సమ్మేళనం ఆదివారం తిరుపతి నగర పరిధిలోని ఆశా కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవిపి రమేష్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కెవిపి రమేష్ మాట్లాడుతూ తిరుపతిని గ్లోబల్ లెవెల్ బిజినెస్ సెంటర్‌గా మార్చడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. ఒకే వేదిక పైన ఇన్ని రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు కలవడం గొప్ప అవకాశం అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సౌత్ ఇండియా లోని బెంగళూరు, చెన్నై హైదరాబాద్, వైజాగ్ నగరాల నుంచి 750 మంది విచ్చేసి వారివారి వ్యాపారాల గురించి వివరించి, వ్యాపారాల అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందజేసి, వ్యాపారవేత్తలు నష్టపోకుండా అందుబాటులో ఉన్న ధరలకు వస్తువులు విక్రయించాలని కెవిటి రమేష్ కోరారు. వ్యాపారాలు చేసి లక్షలు కోట్లు సంపాదించాలని దుర్బుద్ధితో వ్యాపారరంగంలో ఎవరు అడుగు పెట్టరాదని, వినియోదారుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సరసమైన ధరలకు వ్యాపారాలు చేయాలని ఆయన సూచించారు. భారతదేశ అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచేందుకు వ్యాపారవేత్తలే కృషి చేయాలని కోరారు.

భారతదేశంలో ఎన్నో వ్యాపారాలు ఉన్న ప్రజలు మాత్రం విదేశీ మోజులో పడి మన వ్యాపారాలను నిర్లక్ష్యం చేస్తున్నారని దీనిపైన విస్తృత ప్రచారం చేసి ఇండియా తయారు చేసే వస్తువులను కొనుగోలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా సహకరించాలన్నారు. దేశంలో, రాష్ట్రాలలో ప్రభుత్వాలు భారతదేశంలో తయారు చేసే వస్తువులకు ప్రకటన ఖర్చులు తగ్గించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఐ కన్సల్టెన్సీ చైర్మన్ పార్థ, కో చైర్మన్ సాయి కిరణ్, ఈడి సంతోష్, కార్యక్రమం నిర్వాహకులు వంశీకృష్ణ, బిఎన్ఐ సభ్యులు తిరుపతి పరిసర ప్రాంతంలోని వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116